


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**గురువారం** మార్చి 21 2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం - శుక్ల పక్షంతిథి:ద్వాదశి తె5.36 వరకువారం:గురువారం(బృహస్పతివాసరే) నక్షత్రం:ఆశ్రేష రా2.30 వరకుయోగం:సుకర్మ రా7.02 వరకు కరణం:బవ సా4.51 వరకు తదుపరి బాలువ తె5.36 వరకువర్జ్యం:మ2.22 - 4.06 దుర్ముహూర్తము:ఉ10.07 - 10.55 మరల మ2.55 - 3.43అమృతకాలం:రా12.46 - 2.30 రాహుకాలం:మ1.30 - 3.00 యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 172 వైఎస్ఆర్/కడప గురువారం 21 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 172 YSR/KADAPA Thursday, 21 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

హైదరాబాద్: మార్చి 20 (తరణం బ్యూరో)తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు.ప్రస్తుతం ఝూర ండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్.. అదనంగా తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయన్ను నియమించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు.2023 ఫిబ్రవరి 18 నుంచి ఝూర ండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని



రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తోపాటు ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్.. ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం

# జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం:

## నారా లోకేశ్

అమరావతి: మార్చి 20 (తరణం బ్యూరో)ఏ సీఎం అయినా తమ పరిపాలనను అభివృద్ధి కార్యక్రమంతో ప్రారంభిస్తారని.. కానీ జగన్ మాత్రం విధ్వంసంతో మొదలుపెట్టారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు.తాడేపల్లిలోని అపర్ణ అపార్టుమెంట్ వాసులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన జగన్ పాలనలో ప్రజలు ఐదేళ్లు నరకం అనుభవించారన్నారు. కుప్పం నియోజకవర్గంతో పోటీపడేలా మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గంజాయిని రాష్ట్రమంతా విస్తరించిన ఎమ్మెల్సీ అనంతబాబును ముఖ్యమంత్రి జగన్ తన పక్కన పెట్టుకున్నారని.. దీన్నిబట్టి ఆయన ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో ప్రజలకు అర్థమవుతోందన్నారు. కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న గంజాయిని తాము అధికారంలోకి రాగానే కూకటి వేళ్లతో పెకిలించేస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులను పరిపాలన, అభివృద్ధిలోనూ భాగస్వాములు చేస్తామని లోకేశ్ తెలిపారు.జగన్ సైన్యానికి, గొడ్డలి దాడులకు ఇవే ఆఖరి రోజులుజగన్ పార్టీకి పోయేకాలం దగ్గర పడుతున్న కొద్దీ రక్త దాహం మరింత పెరిగిపోయిందని నారా లోకేశ్ ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. "ఓటమి భయంతో తెదేపా కార్యకర్త మునయ్యను వైకాపా సైకోలు మట్టుబెట్టారు. గిద్దలూరు మండలం గడికోట పంచాయతీకి చెందిన ఆయన్ను తెదేపాలో



చేరిన రోజే చంపేస్తామని హెచ్చరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం. ప్రజాగళం సభకు వెళ్లాడనే కక్షతో దారుణంగా గొడ్డలితో నరికి చంపేశారు. బాబాయ్‌పై అబ్బాయి గొడ్డలి వేటేసి అధికారం దక్కించుకున్నాడు. ఆ అధికారం పోతుందనే భయంతో తెలుగుదేశం జెండా పట్టిన కార్యకర్తలపై గొడ్డలి ఎత్తుతున్నారు. జగన్‌కు, ఆయన సైకో సైన్యానికి, గొడ్డలి దాడులకు ఇవే ఆఖరి రోజులు. మునయ్య కుటుంబానికి తెదేపా అండగా ఉంటుంది. నిందితులకు శిక్ష పడేలా చేస్తాం.' అని లోకేశ్ తెలిపారు.

# ఈడీ సమన్లపై కేజ్రీవాల్ పిటిషన్...

## ఢిల్లీ హైకోర్టులో విచారణ వాయిదా

న్యూఢిల్లీ : మార్చి 20 (తరణం బ్యూరో)మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లను సవాల్ చేస్తూ.. ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది.కేజ్రీవాల్ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ రెండు వారాల గడువును ఈడీకి ఇచ్చింది. తదుపరి విచారణ ఏప్రిల్ 22వ తేదీన ఉంటుందని తెలిపింది.లిక్కర్ కేసులో తొలి నుంచి ఈడీ సమన్లను కేజ్రీవాల్ పట్టించుకోవడం లేదు. ఈలోపు ఈడీ కోర్టును ఆశ్రయించగా.. ఆయన బెయిల్ తెచ్చుకున్నారు. ఈలోపు మార్చి 21న తమ ముందు హాజరుకావాలంటూ ఈడీ నోటీసులు ఇచ్చింది. దీంతో ఈడీ నుంచి తొమ్మిదిసార్లు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ అయినట్లైంది.అయితే.. ఈ సమన్లపై ఢిల్లీ సీఎం హైకోర్టును ఆశ్రయించారు. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమైనవని, రాజ్యాంగ విరుద్ధమని, నిబంధనలను ఉల్లంఘిస్తూ జారీ చేశారని కేజ్రీవాల్తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు జస్టిస్ సురేశ్ కైత్, మనోజ్ జైన్‌లతో కూడిన ధర్మాసనం.. చివరకు ఈడీని వివరణ కోరుతూ విచారణ వాయిదా వేసింది.రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీఅంతకుముందు లిక్కర్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ సమన్లు జారీ



చేయగా.. విచారణకు హాజరు కాకపోవడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ రోస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ కోర్టుకు హాజరయ్యేలా చూడాలని కోరారు. దీంతో రౌస్ అవెన్యూ కోర్టుకు హాజరైన కేజ్రీవాల్ బెయిల్ పొందారు. రూ.15వే వ్యక్తిగత బాండ్‌తో పాటు రూ.లక్ష సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. అయినప్పటికీ ఈడీ మరోసారి సమన్లు జారీ చేయడం గమనార్హం

# యుద్ధ తంత్రంగా ఆకలి మంటలు

జెనీవా: మార్చి 20 (తరణం బ్యూరో)యుద్ధంతో ఛిద్రమవుతున్న గాజాలో మానవతా సాయం అందించేందుకు ఇజ్రాయెల్ ఆంక్షలు అడ్డంకిగా మారాయని ఐరాస తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాలు చూస్తుంటే..ఆకలి మంటల్ని ఆ దేశం యుద్ధతంత్రంగా వాడుతున్నట్లు అనిపిస్తోందని వ్యాఖ్యానించింది. అదే గనుక నిజమైతే యుద్ధ నేరం కింద పరిగణించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. గత ఏడాది అక్టోబరు 7న హమాస్ జరిపిన ఉగ్ర దాడితో గాజాలో ఇజ్రాయెల్ ప్రతి దాడులు మొదలు పెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత పరిస్థితి దారుణంగా మారింది. స్థానికుల ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. ఇక్కడి జనాభాలో 70 శాతం మంది తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నట్లు తాజాగా అంచనా వేసింది. స్థానికంగా ప్రతి ఒక్కరూ ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్నారని,

ఉత్తర ప్రాంతంలో దాదాపు 2 లక్షల మంది విపత్కర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు తెలిపింది. ఒకవేళ ఇజ్రాయెల్ తన దాడులను రఫాకు విస్తరిస్తే.. మొత్తం 23 లక్షల మంది జనాభాలో సగం మంది క్షుద్బాధకు లోనవుతారని హెచ్చరించింది. దాదాపు 13 లక్షల మంది పాలస్తీనీయులు ఆశ్రయం పొందుతున్న రఫా ప్రాంతాన్నీ ఇజ్రాయెల్ ఆక్రమించే



అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.సిరియాపై ఇజ్రాయెల్ దాడులుడమాస్కస్: సిరియా రాజధాని డమాస్కస్‌కు సమీపంలోని పలు సైనిక స్థావరాలపై మంగళవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో యుద్ధ సామగ్రి ధ్వంసమైందని, ఎవరూ మరణించలేదని సిరియా అధికార మీడియా సనా వెల్లడించింది. కొన్ని క్షిపణులను సిరియా వైమానిక దళం కూల్చి వేసిందని వివరించింది.

# వైఎస్సార్‌సీపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

## సీఎం జగన్ సమక్షంలో చేరిన మద్దిరెడ్డి జగన్ , రావూరు లక్ష్మీనారాయణశాస్త్రి నెల్లూరుకు చెందిన మలిరెడ్డి కోటారెడ్డి కూడా..



అమరావతి: మార్చి 20 (తరణం బ్యూరో) ఏపీసీసీ జనరల్ సెక్రటరీ మద్దిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీసీసీ సెక్రటరీ రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి వైఎస్సార్‌సీపీలో చేరారు.మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. మద్దిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా పనిచేశారు.లక్ష్మీనారాయణశాస్త్రి గుంటూరు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్తఫా, గుంటూరు తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు. అలాగే నెల్లూరుకు చెందిన నాయకుడు మలిరెడ్డి కోటారెడ్డి మంగళవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. నెల్లూరు రూరల్, అర్బన్‌తో పాటు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పట్టున్న నాయకుడిగా కోటారెడ్డికి గుర్తింపు ఉంది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదల




ఢిల్లీ: మార్చి 20 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడతలో భాగంగా 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ నియోజక వర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది.అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించేందుకు మార్చి 27 గడువు. 28న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈ నెల 30వ తేదీలోగా ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 19న ఈ నియోజకవర్గాల్లో తొలి విడత పోలింగ్ జరగనుంది. ఎన్నికలు జరగనున్న వాటిలో తమిళనాడులోని 39, రాజస్థాన్‌లోని 12, ఉత్తర్‌ప్రదేశ్‌లోని 8, మధ్యప్రదేశ్‌లోని 6, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అస్సాంలలోని ఐదేసి, బిహార్‌లోని 4, పశ్చిమ బెంగాల్‌లోని 3, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయల్లో రెండేసి, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కో లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

# తూత్తుకుడి స్థానంలో కనిమొళి, నీలగిరి నుంచి రాజా: అభ్యర్థులను ప్రకటించిన డీఎంకే

చెన్నై: మార్చి 20 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే షెడ్యూల్ విడుదల కావడంతో ఓటర్లపై పార్టీలు వరాలు జల్లు కురిపిస్తున్నాయి. అదే సమయంలో లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. తమిళనాడుతమ అభ్యర్థులను ప్రకటించాయి.డీఎంకే నేతల సమక్షంలో తమిళనాడు ముఖ్యమంత్రి



ఎంకే స్టాలిన్ మేనిఫెస్టో విడుదల చేశారు. పుదుచ్చేరికి రాష్ట్ర హోదా, నీట్ పరీక్షలపై నిషేధం వంటి వాగ్దానాలను అందులో ప్రస్తావించారు. అలాగే రాష్ట్ర ప్రజల కోసం ప్రత్యేక పథకాలు ప్రకటించామని చెప్పారు. "2014లో అధికారంలోకి వచ్చిన భాజపా పాలనలో దేశం వెనకబడింది. వారు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదు. ప్రతిపక్షాలు 'ఇండియా' కూటమిని ఏర్పాటు చేశాయి. 2024లో మన కూటమి అధికారంలోకి వస్తుంది" అని స్టాలిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో ప్రధాని మోదీ చేస్తోన్న పర్యటనలపై స్పందిస్తూ.. "వరదల సమయంలో మోదీ పర్యటిస్తే సంతోషించేవాడిని" అని వ్యాఖ్యానించారు. 39 లోక్‌సభ స్థానాలకు గానూ 21 సీట్లకు డీఎంకే అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన సీట్లను కూటమిలోని మిత్రపక్షాలకు కేటాయించే అవకాశాలున్నాయి. కీలక నేతలైన కనిమొళి, దయానిధి మారన్‌ను తూత్తుకుడి, చెన్నై సెంట్రల్ నుంచి బరిలో దింపింది. కేంద్రమాజీ మంత్రి ఏ రాజా.. నీలగిరి నుంచి పోటీ చేస్తున్నారు.

21.03_Thur-Tharanam 1-8.qxd 3/20/2024 8:42 PM Page 2



# వైభవంగా ఉదయగిరి ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



రాజంపేట.మార్చి.20 (తరణం ప్రతినిధి)రాజంపేట మన్నూరు పట్టణానికి గ్రామ దేవత అయిన టువంటి మన్నూరు ఉదయగిరి ఎల్లమ్మ ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో కొలువుదిర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ముఖ్యంగా మలిరెడ్డి, గొంది ,కొల్లా వారితో పాటు కువైట్ లో ఉన్నటువంటి భక్తుల సహాయ సహకారాలతో గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వార్షికోత్సవ వేడుకలకు హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర బృంద సభ్యులు సితార ఆర్కెస్ట్రా వారిచే భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అలరింపజేశారు. అమ్మవారిని గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులను కలిసిన వేల్పుల శ్రీధర్.





మదనపల్లె మార్చి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి విభాగం అధ్యక్షులు మూలా వెంకట్రావు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జాతీయ అధ్యక్షులు కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్, కాంగ్రెస్ ఏపీ వ్యవహారాల ఇంచార్జ్, ఎంపీ మాణిక్యం ఠాగూరులని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ పార్టీ పెద్దలను కలవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తాను వారిని కలిసి మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టినటువంటి కార్యక్రమాలను వివరించడం జరిగిందన్నారు. దీనిపై వారి నుండి తనను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారన్నారు. ముమ్ముందు మరింత కష్టపడి పనిచేయాలని, తద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారన్నారు. సామాజిక సమీకరణాల్లో భాగంగా మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు కేటాయిస్తే విజయం సాధిస్తానని వివరించడం జరిగిందన్నారు.

# పిల్లలకు విద్యతోపాటు ఆటలు పోటీలు..

### యోగ పై అవగాహన కల్పించిన సూపర్వైజర్ రాధిక



నెల్లూరు మార్చి 20(తరణం బ్యూరో )గర్భవతులు, బాలింతలు,పిల్లలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధిక,అంగన్ వాడీ కార్యకర్తలు సూచించారు. పోషణ్ పక్వాడా మాసోత్సవాల్లో భాగంగా సైదాపురం మండలంలోని కమ్మవారిపాళెం గ్రామంలో ఏర్పాటై ఉన్న అంగన్ వాడీ కేంద్రాల్లో కార్యక్రమాలు జరిగాయి. ఆరోగ్యంగా ఉండేందుకు యోగాపై వారు అవగాహన కలిగించారు.బలవర్ధకమైన ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు లిఖిత.లక్ష్మి,రమణమ్మ, భవాని,సుదర్శనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు అవగాహన సదస్సు




ఒంటిమిట్ట మార్చి 20 తరణం విలేఖరి ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని మండల తహసిల్దార్ వెంకటరమణ అన్నారు ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఓటు హక్కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాము, ఈ ఓ టి ఆర్ జె కుమార రంగయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఎం సి సి నందు మే 13 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఏ విధంగా ఎలక్షన్ల నియమావళిని ప్రదర్శించాలన్న అంశాలపై సమాచారం అందించడం జరుగుతుందన్నారు. వాహనాలను చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. మేము ఫ్లయింగ్ స్క్వాడ్ గా వ్యవహరిస్తామని అన్నారు. ఎవరైనా ఎలక్షన్ల నియమావళిని ఉల్లంఘించిన వారిపైఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని, వీడియోలు తీసి అధికారులకు అందిస్తామని, వారిపై చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరు ఎలక్షన్ల నియమావళిని అనుసరించి మసులుకోవాలని సూచించారు. ప్రజలకు ఓట్లపై అవగాహన కల్పించాలని, ఎవరి ఓటును భార్య ఖచ్చితంగా వినియోగించుకునేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఎంపీడీవో కార్యాలయం నుండి కడప చెన్నై ప్రధాన రహదారిపై గల కోదండ రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని, ఓటు అనేది ఒక ఆయుధమని, ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఓలో, ఎమ్మార్వో, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుద్దీపాల మరమ్మత్తు



ఒంటిమిట్ట మార్చి 20 తరణం విలేఖరి ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం లో ఏప్రిల్ లో నిర్వహిస్తున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లను ప్రారంభించారు. ఇందులో భాగంగా స్వామివారి ఆలయ ప్రాంగణంలోగల బృందావనం నందు వెలగని విద్యుత్ దీపాల మరమ్మత్తులు ప్రారంభించారు. అన్ని విద్యుత్ విభాలను ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో ఆలయాన్ని చూడడానికి సర్వాంగ సుందరంగా చూపరులను ఆకట్టుకుంటున్నది. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శనానికి విచ్చేయుచున్న నేపథ్యంలోఆలయం చుట్టూ చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతము ఎండలు ఎక్కువగా కాస్తున్న నేపథ్యంలో భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలయ ప్రాంగణంలోపనులు చేపడుతున్నామని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఆలయ పరిసరాలలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు. కళ్యాణ వేదిక వద్ద స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయుచున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయాల నాటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.

# అక్రమ పెన్షన్ మంజూరు చేసిన సచివాలయ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

### మంజుల ప్రలోభాలకు తలొగ్గిన సిబ్బంది.

### సబ్ కలెక్టర్ కార్యాలయం లో వినతి.



మదనపల్లి మార్చి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కురబల కోట మండలం ముదివేడు సచివాలయం లో వెల్ఫేర్ అసిస్టెంట్ ముదివేడు గ్రామానికి చెందిన రొయ్యల గణేష్ భార్య రొయ్యల మంజుల కు మంజూరు చేసిన అక్రమ పెన్షన్ ను రద్దు చేసి అందులో బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం లో డిటి కి వినతి పత్రం అందజేశారు. బుధవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, ఏఐకేఎం రైతు సంఘం నాయకులు పోరెడ్డి రమణారెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసి సమస్య ను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనిపై వారు మాట్లాడుతూ ఈ సమస్య పై ఇదే నెల 12 వ తేదిన సబ్ కలెక్టర్ కార్యాలయం లో పిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆయిన స్పందన లేక పోవడం తో రెండవ పర్యాయం అధికారులకు సమస్య ను వివరించామని చెప్పారు. మంజుల ప్రలోభాలకు తలొగ్గిన వెల్ఫేర్ అసిస్టెంట్ ఆమె భర్త రొయ్యల గణేష్ స్థానం లో మూడు దశాబ్దాల క్రితం చనిపోయిన కే. మహబూబ్ బాషా అనే వ్యక్తిని చేర్చి అక్రమ పద్ధతిలో పెన్షన్ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. కావున అక్రమంగా మంజూరు చేసిన పెన్షన్ ను రద్దు చేసి, అర్హత కలిగిన లబ్ధిదారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. న్యాయం జరగని పక్షం లో దశలవారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అక్రమ పద్ధతిలో పెన్షన్ మంజూరు చేయడం పైన సంబంధిత అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు బయట పడుతాయని, తాము కూడ ఆధారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో రాజేష్ కుమార్, హరి, సుబ్రహ్మణ్యం, రమేష్, సురేంద్ర లు పాల్గొన్నారు.

# ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు చీరలు పంపిణీ..

### సామాజిక సేవ చేయాలంటే కోటీశ్వరులై ఉండాల్సిన అవసరం లేదు..

### ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ అభ్యర్థి మేరిగా మురళీధర్



నెల్లూరు మార్చి 20(తరణం బ్యూరో )సేవా తత్పరుడు మగ్దూమ్ మొహిద్దీన్ అని ఎమ్మెల్సీ, వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో మహమ్మద్ ఫక్రుద్దీన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 786 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేరిగ మురళీధర్ మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా మగ్దూమ్ మొహిద్దీన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. తండ్రి పేరుతో ట్రస్ట్ స్థాపించి ఆపన్నులను ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఓ వైపు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూనే మరోవైపు వైసీపీ బలోపేతానికి, మైనారిటీలలో ఐక్యతకు దోహదపడుతున్నారని కొనియాడారు. సామాజిక సేవకు కోటీశ్వరులై ఉండాల్సిన అవసరం లేదని, గొప్ప మనసుంటే చాలని చక్కటి నిదర్శనం మగ్ధూమ్ చేస్తున్న సేవలేనన్నారు.ఎంఎఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైసీపీ అధికార ప్రతినిధి ఎండీ. మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ..నిరుపేదలను ఆదుకోవాలనే లక్ష్యంతో తన తండ్రి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా ట్రస్ట్ తరపున క్రమం తప్పకుండా రంజాన్ మాసంలో సొంత నిధులతో చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అతిథుల చేతులమీదుగా నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్ధూమ్, బాబు రెడ్డి, ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎండీ. సర్తాజ్, అన్వర్ బాష, వైసీపీ మైనారిటీ నాయకులు పఠాన్ అజీజ్ ఖాన్, జీ. జలీల్, షేక్ కాలేషా, అల్తాఫ్, షేక్ బాబు, షబ్బీర్, యస్థాని, గోల్డెన్ గౌస్, సంధాని, అబ్దుల్లా, అర్షద్, కరీముల్లా, ఇమ్రాన్, అమ్మద్దీన్, గయాజ్ పలువురు పట్టణ మైనారిటీ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ



(అనకాపల్లి.మార్చి20,తరణం ప్రతినిధి)అనకాపల్లి ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారిని అనకాపల్లి తెలుగుదేశం,జనసేన,బిజెపి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ,మాజీ శాసనసభ్యులు,పీలా గోవింద్ సత్యనారాయణ,జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్, బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు శ్రీరామదాసు గోవింద,బిజెపి నాయకులు,బొడ్డేడ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకొని ఆంధ్ర రాష్ట్రంలో ఈ జగన్మోహన్ రెడ్డి నియంత పరిపాలన పోయి,వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం రావాలని,నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక స్థాయిలో ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

21.03_Thur-Tharanam 1-8.qxd 3/20/2024 8:42 PM Page 3



# 18 కోట్లతో 84,వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు

### : ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు

(అనకాపల్లి.మార్చి20,తరణం ప్రతినిధి)అనకాపల్లి జోన్ 84,వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం రింగ్ రోడ్డు శ్రీ సాయి సమావేశ మందిరం నందు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు 84 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు అధ్యక్షతన జరిగినది,ఈ సందర్భంగా నీలబాబు మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతో కార్పొరేటర్ గా నా భార్యను గెలిపించి నేటికీ మూడు సంవత్సరాలు కావస్తుందన, సుమారుగా 18 కోట్ల రూపాయలతో వివిధ ప్రాంతాలలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు, అధికారం లేకపోయినప్పటికీ అధికారులు సహాయ సహకారాలతో నిధులు మంజూరు అయ్యాయని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు...కావున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఈ నారా చంద్రబాబునాయుడు గారు పొత్తులో భాగంగా బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల రామకృష్ణ గారిని గెలిపించాలని కోరారు,ఈ సందర్భంగా 84 వ వార్డు సీనియర్ కార్యకర్తలు పలువురు, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎప్పటినుండో సేవలందిస్తున్న కార్యకర్తలను గుర్తించి తగున్యాయం చేయాలని కోరారు, ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, సిరసపల్లి సన్యాసిరావు, సాలాపు మోహన్,కసిరెడ్డి సత్యనారాయణ,బోడి వెంకట్రావు,కుప్పిలి



జగన్మోహన్రావు కోట్ని రాంబాబు,తల్లారి లక్ష్మి ప్రసాద్, కోట్ని రామకృష్ణ కొణతాల రత్నకుమారి,శిరసపల్లి సత్తిబాబు,పెనుమత్త సాయిరాజు,పిల్లా తారకేశ్, రేబాక ఈశ్వరఅప్పారావు, శ్రీకాకుళం గణపతి భత్తుల శ్రీనివాసరావు,మామిడి రాధాకృష్ణ కాండ్రేగుల జగదీష్ కర్రి కృష్ణ,మిండ్రాన శ్రీనివాసరావు,రేపాక లోవరాజు విలీన గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి



సిద్ధవటం మార్చి 20(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) జరగనున్న ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం కృషి చేయాలని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి వైసీపీ మండల ఇన్చార్జ్ మేడా మధుసూదన్ రెడ్డిలు అన్నారు బుధవారం కనుమలోపల్లి గ్రామం వద్ద వైకాపా నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,వైసిపి సిద్దవటం ఇన్చార్జ్ మేడా మధుసూధన్ రెడ్డి, ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా వైసీపీకి అండగా నిలవాలని, జగన్ మళ్లీ సీఎం అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఏ మాత్రం పొరపాటు జరిగినా పేదలు కష్టపడతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి,జడ్పిటిసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్,నాయకులు కెవి సుబ్బయ్య,తుర్రా ప్రతాప్,నాగం నరసింహారెడ్డి,చేపూరి ఓబయ్య,ఆలం చైతన్య,తదితరులు పాల్గొన్నారు

# బి ఎల్ ఓ లకు ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి..

### తహసీల్దార్ శ్రీనివాసులు



నెల్లూరు మార్చి 20(తరణం బ్యూరో )త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలని,ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని తహసిల్దార్ శ్రీనివాసులు సూచించారు. చిల్లకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని వివిధ శాఖల అధికారులు,సిబ్బందికి సూచనలిచ్చారు.చిల్లకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో త్వరలో జరగబోవు



ఎన్నికలపై వివిధ శాఖల అధికారులు,సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ..బీ.ఎల్.ఓ లకు ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎక్కడైనా అవాంచనీయ సంఘటనలు తలెత్తితే సంబందిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల విదుల్లో ఎక్కడా వాలంటీర్లు కనపడకూడదని పేర్కొన్నారు. మొత్తం మీద ఎన్నికలను సజావుగా జరిపేందుకు అందరూ సహకరించాలని ఆయన వివరించారు.ఈ సమావేశంలో ఎస్ఐ అంజిరెడ్డి, ఎంపిడివో భానుమూర్తి, ఫ్లయింగ్ స్క్వాడ్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉన్న వాసుపల్లిని మళ్లీ గెలిపించుకుంటాం!

### ..నగర బీచ్ చిల్లర వర్తకల సంక్షేమ సంఘం



(విశాఖపట్నం.మార్చి20, తరణం ప్రతినిధి)నిత్యం అండదండగ వుంటూ మా వర్తకులకు ఏ సమస్య వున్న వెంటనే స్పందించి మాకు ఎల్లప్పుడూ అండగా వుంటున్న ఎమ్మెల్యే గణేష్ కుమార్ ని మూడవ సారి గెలిపించి జగన్ కీ గిఫ్ట్ గా ఇస్తామని విశాఖ నగర బీచ్ వర్తకుల సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. అశీలమెట్ట ఆఫీస్ లో బుధవారం వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు,29వ వార్డు వైసిపి అధ్యక్షులు పీతల వాసు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కలిసి అందజేసే సాలువతో సత్కరించారు.వైఎస్ఆర్సీపీ అధిష్ఠానం సీఎం జగన్ మోహన్ రెడ్డి 2024ఎలక్షన్ లో పార్టీ శాసన సభ అభ్యర్థిగా వాసుపల్లికీ టికెట్ ఇచ్చిన సందర్భంగా వాసుపల్లి కి అభినందనలు తెలిపారు.తమ ఎమ్మెల్యేనీ భారీ మెజార్టీతో మళ్ళీ గెలిపించుకుంటామని బీచ్ వర్తక సంఘం అధ్యక్షులు దుండి తిరుమలరావు,బీచ్ రమణ తెలిపారు.ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన దక్షిణంలో ఎగిరేది వైసిపి జండా మాత్రమేనని,తమకి అండగా ఉన్న ఎమ్మెల్యే వాసుపల్లికి మళ్లీ గెలిపించుకోవడం తమ బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీచ్ రోడ్డు వర్తక సంఘం ప్రతినిధులు టి రాజు ఆల్బర్ట్,ముగడ రాము,గవ్వల శేఖర్,ఫోటోగ్రాఫర్ మధు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులనుండి ప్రభుత్వస్థలాలను కాపాడండి

### -అధికారపార్టీనేతల కనుసనల్లో యదేచ్ఛగా ప్రభుత్వస్థలాలుకబ్జా.
### -గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరమ్ రాష్ట్రకన్వీనర్ కారు ఆంజనేయులు.

కడప, చిన్నచౌకు, మార్చి- 20-( తరణం విలేఖరి)-కడపనగరములో వాగులు, వంకలు కబ్జాచేస్తున్నారని, బుగ్గవంకవాగును (రైల్వే బ్రిడ్జి ఎదురుగా) వెంచరుగా వేసినారని, సర్వే నెంబరు 235/2లో య. 5.84 సెంట్లు కబ్జాచేయడం జరిగిందని,ఈకబ్జాను అరికట్టాలని, వాగును సగ్రమైన సర్వేచేయాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధిఫోరమ్ రాష్ట్రకన్వీనర్ కారు ఆంజనేయులు డిమాండ్ చేశారు. కడప కార్పొరేషన్ ఎదుట అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఆందోళన చేపట్టారు.రైల్వే సంపును బద్దలు కొట్టి వెంచర్స్ వేస్తున్న కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నేతలతోకలసి రైల్వేఅధికారులకు ఆయన వినతిపత్రం అందజేశారు.స్పందించిన రైల్వే అధికారులు వారిపైన కేసులు నమోదుచేస్తామని హామీ ఇవ్వడంజరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కడపనగరము రోజురోజుకు విస్తరిస్తున్నదని, ఈ విస్తరిస్తున్న నగరంలో వాగులు, వంకలు ఇష్టము వచ్చినట్లు కబ్జాకు గురౌతున్నవని తెలిపారు. ఈ కబ్జాలకారణంగా కడపనగరము ఈ 20 సంత్సరముల కాలములో నాలుగుసార్లు మునకకు గురైందని అన్నారు. బుగ్గవంక ప్రాజెక్టు కడపనగరము ఎగువభాగములో ఉండటంవల్ల బుగ్గవంకనీరు కడపనగరము మధ్యలో ప్రవహించడం, వరదలు వచ్చిన ప్రతిసారి కడపనగరం మునకకు గురి అవుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ వంకలను, వాగులను కబ్జాచేయకుండా గౌ. సుప్రీమ్ కోర్టువారు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. కానీ కడపనగరములో వాగులు, వంకలు కబ్జాకు గురై చిన్నపాటి వర్షమువచ్చినా మునకకు గురియగుతున్నదని, మునిగిపోయిన ప్రతిసారి ప్రజల ఇండ్లలోఉన్న కోట్లరూపాయల ఆస్తులు నీటిపాలు అవుతున్నాయని. ప్రస్తుతం సర్వేనెంబరు 235/2లో య. 42.78 సెంట్లు ఆర్.యస్.ఆర్.లో ఉండగా ప్రస్తుతం య. 36.94 సెంట్లు వాగును చూపిస్తున్నదన్నారు. య. 5.84 సెంట్లు కబ్జాకు గురిఅయినదని, ఈ సర్వే నెంబర్లు



కాకుండా పక్క సర్వే నెంబర్లువేసి రిజిస్ట్రేషన్ చేయించినట్లుగా తెలుస్తున్నదని తెలిపారు. ఈ భూమిలో రఘునాథరెడ్డి అనేవ్యక్తి కొంతమందిని కలుపుకొని వెంచరు కూడా వేశారని,(సిమెంటు రోడ్లు వేసి కొనుగోలు, అమ్మకాలు జరుగుతున్నాయి) ఈ వెంచర్లో రైల్వే డిపార్టుమెంటు నీటి అవసరాలకోసం గతములో పంపుసెట్టును ఏర్పాటు చేసియున్నదని,ఆ పంపుసెట్టును ధ్వంసంచేసి ప్రస్తుతం వెంచర్ వేసినారన్నారు. సమగ్రమైన సర్వేచేసి య. 42.78 సెంట్లను వాగుగా కొనసాగించాలని తక్షణమే అదిప్రభుత్వ భూమిగా బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే వాగుకు రక్షణ గోడ గానీ, పెన్సింగ్ గానీ ఏర్పాటు చేయాలని,ఈ వాగుకు సంబందించిన యఫ్.యం.బి., ఆర్.యస్.ఆర్. ఇతర డాక్యుమెంట్లు జతపరుస్తున్నామని తెలిపారు.కావున కబ్జాచేసిన వారిపైన క్రిమినల్ కేసును నమోదుచేయాలని అలాగే ఇందుకు సహకరించిన రెవిన్యూ, రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు అధికారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి సగిలి గుర్రప్ప,చేతి వృత్తిదారులపార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, రైతు స్వరాజ్య వేదికజిల్లా కన్వీనర్సిహెచ్ ఆర్ రెడ్డి శివారెడ్డి, జి ఆర్ డి ఎఫ్ జిల్లా కన్వీనర్ బందెల ఓబయ్య ఆర్ఎస్ఎఫ్ రాష్ట్రకన్వీనర్ డిఎం ఓబులేసు, జి ఆర్ డి ఎఫ్ నగర్ కన్వీనర్ షాజహాన్, ఏపీ దళిత సంఘం రాష్ట్రఅధ్యక్షులు రామాంజనేయులు లోక్సత్తాపార్టీ జిల్లాఅధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, అఖిలపక్ష నేత పాలగిరి రసూల్, జి ఆర్ డి ఎఫ్ నేతలు పాల్గొన్నారు

# ఇసుక రవాణాను అడ్డుకట్ట వేయండి

### తాసిల్దార్కు వినతి పత్రం సమర్పించిన రైతులు



సిద్ధవటం మార్చి 20(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం వంతాటిపల్లి, జంగాలపల్లి పెన్నా నది నుండి అధిక టన్నులతో, ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా అధిక సెంటీమీటర్ల లోతులో ఇసుక తవ్వకాలు జరుపుతూ కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారని దాని ప్రభావం వల్ల దట్టమైన వేసవి కాలంలో రైతుల పంట పొలాలకు నీరు సాగు చేసే బోర్లలో నీటి శాతం గణనీయంగా పడిపోతుందని మండల తాసిల్దార్మురాద్వావలీ కి వినతి పత్రం సమర్పించారు రైతుల పక్షాన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ పెన్నా నది తీర ప్రాంతాల పంట పొలాలు సాగు చేసే రైతన్నల బోర్ల యందు భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్నాయని ఇసుక అధిక లోతుతో తవ్వకాలు తెలుపుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రీచ్ లు జరుగుతున్నాయని జంగాలపల్లె రాజంపేట వంతాటిపల్లి రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి రైతుల పక్షాన వారికి న్యాయం చేయాలని మండల తాసిల్దార్ వినతి పత్రం సమర్పించామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి గంజి సుబ్బరాయుడు జ్యోతి సుబ్బారెడ్డి పార్ల శ్రీనివాసులు, అయ్యప్ప నాయుడు కొండవీటి సింహం, రైతులు పాల్గొన్నారు

# నేడే మదనపల్లెలో ఎంపీ మిథున్ రెడ్డి విస్తృత సమావేశాలు.

### వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్.

మదనపల్లె మార్చి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి నేడు అనగా (గురువారం) మదనపల్లి పట్టణంలో వివిధ వర్గాల తో జరిగే సమావేశాల్లో పాల్గొననున్నారని, ఆయన పర్యటనను వైకాపా నాయకులు జయప్రదం చేయాలని అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం కాలనీ గేటులోని వైఎస్ఆర్సీపీ కార్యాలయం లో ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డిలతో కలిసి కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీతోపాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు మదనపల్లి టౌన్ జెసిఎం ఫంక్షన్ హాల్ (మిషన్ కాంపౌండ్)లో ప్రజా సంఘాలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, పట్టణ ప్రముఖులు మదనపల్లి నియోజకవర్గ పెద్దలతో సమావేశం నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం మదనపల్లి టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ (కాలనీ గేట్ ) నందు మదనపల్లి నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 6 గంటలకు మదనపల్లి



టౌన్ దేశాయ్ ఫంక్షన్ హాల్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు జేసిఎస్ కన్వీనర్లు మదనపల్లి టౌన్ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మదనపల్లి నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా వైసిపి కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లు, జెసి ఇన్చార్జులకు ఎంపీ మిథున్ రెడ్డి దిశా నిర్దేశం చేస్తారన్నారు. కావున నియోజకవర్గంలోని మూడు మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## - ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి

ఒంటిమిట్ట మార్చి 20 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 16న అంకురార్పణ, ఏప్రిల్ 17న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణముతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూఏప్రిల్ 22న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కల్యాణం రోజున వచ్చే వేలాది మంది భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు చక్కటి ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని విభాగాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని కల్యాణం రోజున భక్తులకు అందాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్ పెయింట్ వేయాలని, అవసరమైన చోట్ల చలువపందిళ్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఊరేగింపు నిర్వహించే వాహనాలు, రథానికి సంబంధించిన పటిష్టతను పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలన్నారు. సీతారాముల తలంబ్రాల ప్యాకింగ్‌కు 300 మంది, కల్యాణం రోజున భక్తులకు అన్నప్రసాదాలు, తలంబ్రాల పంపిణీకి దాదాపు 2 వేల మంది శ్రీవారి సేవకులను సిద్ధం చేసుకోవాలన్నారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వీలుగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటుచేసి తగినన్ని



ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళిక త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. కల్యాణం రోజున భక్తుల రవాణా, వసతి, పార్కింగ్ కల్పించేందుకు ఆర్‌టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండి వైఎస్ఆర్ జిల్లాలోని ఆయా విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇలు జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్టేట్ ఆఫీసర్ గుణభూషణ రెడ్డి , డెప్యూటీ ఈవోలు నటేష్ బాబు, ప్రశాంతి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు చేపట్టరాదు

## ఆర్ ఐ ఓ బండి వెంకటసుబ్బయ్య



కడప మార్చ్ 20 (తరణం విలేకరి)పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పూర్తికాకుండానే 2024 -25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ముందస్తు ప్రవేశాలు చేపట్టిన ప్రవేట్ జూనియర్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకొనబడునని ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి సౌరబ్ గౌర్ హెచ్చరించినట్టు ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యా మండలి 2024-25 సంవత్సరానికి అడ్మిషన్ షెడ్యూల్ ను త్వరలో ప్రకటిస్తుందని దాని ప్రకారమే చేర్చుకోవాలని అన్ని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యానికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. అడ్మిషన్ నోటిఫికేషన్ కంటే ముందే ప్రవేశాలు తీసుకున్నట్టు ఫిర్యాదులు అందితే జూనియర్ కళాశాల గుర్తింపు రద్దుకు సిఫారసు చేయబడునని బండి వెంకటసుబ్బయ్య, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# కురుడుమలై దేవస్థానం లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా పూజలు.

## రామ సముద్రం మండలం లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం.

మదనపల్లి మార్చి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కురుడుమలై లో ప్రసిద్ధి గాంచిన వినాయకుడి ఆలయం లో మదనపల్లి నియోజకవర్గం టిడిపి, జనసేన,బీజేపీ ఉమ్మడి పార్టీ ల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా పూజలు నిర్వహించడం జరిగింది. బుధవారం రామ సముద్రం మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్ మరియు కార్యకర్తలు నడుమ కురుడమలై ఆలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అనంతరం రామసముద్రం మండలం బరడేపల్లి నందు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మెదలు పెట్టారు. ప్రజల ఆశీస్సులు తో అంతా విజయమే కలుగుతుందని పార్టీ నాయకులు, అభిమానులు ఆశా భావం వ్యక్తం చేశారు. అదే క్రమంలో రామ సముద్రంలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి వాల్మీకుల అండంగా నిలిచి గెలిపించాలని కోరారు. అదే విదంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ నిర్మాత కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా కు తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ అయన ముందుకు సాగారు. తెలుగు దేశం పార్టీ ని గెలిపిస్తే, ఎన్డియే ఆధ్వర్యంలో కేంద్రం నుండి అధికంగా నిధులు రాబట్టడం తో పాటు రాష్ట్ర అభివృద్ధి జరిగే విధంగా ప్రాధాన్యత ఉంటుందన్నారు. అలాగే చెంబకూరు లో విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి మాజీ శాసన సభ్యులు షాజహాన్ బాషా కు జంగాలపల్లి ప్రజలు సాదర స్వాగతం పలికారు. టిడిపి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు గురించి స్థానిక మహిళలు, ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు పంచిపెట్టారు. ప్రతి కుటుంబం మొక్క సంక్షేమం, నియోజకవర్గం, రాష్ట్ర అభివృద్ధి ఉమ్మడి పార్టీ ల బాధ్యత అని పేర్కొన్నారు. కావున ప్రజలు టిడిపి అభ్యర్థి గా తనకు అవకాశం ఇచ్చి శాసన సభ కు పంపిస్తే ప్రజల గొంతుకను అక్కడ లేవనెత్తి సమస్యలను పరిష్కరించడమే కాకుండా



అన్ని విధాలా అభివృద్ధి కి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మార్పు తథ్యం అన్నారు. మరో మారు మోస పోవడానికి ప్రజలు సిద్ధం గా లేరని పేర్కొన్నారు. ప్రజల స్పందనే ఇందుకు నిదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు యాల గిరి దొరస్వామి నాయుడు, నాదెళ్ల విద్యా సాగర్, శ్రీరామ రామాంజునేయులు తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థ నందు ఘనంగా ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుకలు.



మదనపల్లె మార్చి 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ):కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువుమిట్టలోని వెలుగు సంస్థ నందు మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా కుమారుడు ఫాజిల్ అక్బరి జన్మదిన వేడుకలు చిన్నారులు మరియు వృద్ధుల మధ్య ఎంతో అట్టహాసంగా జరిగాయి. ముందుగా వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి బెంగళూరులో బీబీఏ అభ్యసిస్తున్న మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా కుమారుడు ఫాజిల్ అక్బరికి ఘన స్వాగతం పలికారు. అటు తరువాత వెలుగు సంస్థ కార్యకలాపాల గురించి వివరించారు.ఫాజిల్ అక్బారి స్నేహితులు సాధ్,ఉమర్, రాక్విప్, సల్మాన్, మాస్ లు కలసి పూలమాల వేసి శాలువతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, వెలుగు సిబ్బంది మరియు చిన్నారుల కరతాళ ధ్వనుల మధ్య ఫాజిల్ అక్బరీ కేక్ కట్ చేయగా అందరూ తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి ఫాజిల్ అక్బరికి మొమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ఫాజిల్ అక్బరీ చేతుల మీదుగా చిన్నారులకు కేక్ మరియు బిస్కెట్లను పంచిపెట్టి తమ దాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు, అన్నివేళలా అండగా మీకు మేమున్నాం...

## నారా భువనేశ్వరి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి...

## నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుని జీర్ణించుకోలేక గుండె పోటుతో మరణించిన కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి...

## అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు.

## ..అక్కున చేర్చుకున్న తెలుగింటి ఆడపడుచులు...

## నేను పౌరుషం కలిగిన తెలుగింటి ఆడబిడ్డ నే...

## అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపిద్దాం అంటూ పిలుపునిచ్చిన నారా భువనేశ్వరి...



అన్నమయ్య మార్చి20 (తరణం బ్యూరో)అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపించుకోవాలని నారా చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం ఎగవ గొట్టివీడు గ్రామం నాగన్న గుట్ట పాలెం కు చెందిన మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ ప్రభాకర్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు.వారికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున చేరుకొని స్వాగతం పలికారు. అక్కడ నుంచి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మనోవేదనతో ప్రభాకర్ నాయుడు సతీమణి రెడ్డమ్మ మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై నారా భువనేశ్వరి



విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు ప్రజలు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. కక్ష సాధింపు చర్యలతోనే అనేక మందిని అక్రమ అరెస్టులకు గురిచేసి మానసిక క్షోభకు గురి చేశారన్నారు. రానున్న రెండు నెలల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి నిర్భయంగా ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను కూడా రాయలసీమ పౌరుషం కలిగిన బిడ్డనని ఎటువంటి భయాలకు భయపడే ప్రసక్తే లేదని వైసీపీ అరాచకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు మీ అందరి కృషితో ముందుకు వెళతానని వారు స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు మేలు చేసే వ్యక్తి గాని కీడు చేసే వ్యక్తి కాదు అని, జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుతోనే అక్రమ అరెస్టులు చేసినప్పటికీ తప్పు చేసినట్లు నిరూపించలేకపోయారని విమర్శించారు.ఈ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా టిడిపి నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు



# పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ పరిపూర్ణ ఆరోగ్యం

## ఆకేపాడు ఐసిడిఎస్ సూపర్ వైజర్ కె.రాణి



రాజంపేట.మార్చి.20 (తరణం ప్రతినిధి) తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఆకేపాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. రాణి పేర్కొన్నారు. బుధవారం రాజంపేట మండల పరిధిలోని ఆకేపాడు సెక్టార్ లోని రామాపురం ఏ డబ్ల్యు సి లో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడ ఫ్రోగ్రామ్ ను స్థానిక మహిళా పోలీస్ తో కలిసి సూపర్వైజర్ సందర్శించారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పౌష్టికాహార స్టాల్స్ ను పరిశీలించి తల్లులకు, కిశోరి బాలికలకు పౌష్టికాహారం యొక్క విలువలు ఆవశ్యకతను క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉన్న తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన మునగాకు, సజ్జలు, నువ్వులు,జామ, రాగులు వంటి ఆహార పదార్థాలు రోజు మనం ఆహారంలో తీసుకొంటే ఆరోగ్యంగా ఉండవచ్చునని, రక్తహీనతను నివారించవచ్చునని అన్నారు. రోజు ఇంటి భోజనంతోపాటు అంగన్వాడి కేంద్రాలలో అందజేసే పౌష్టిక విలువలతో కూడిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకుంటూ తల్లులు పిల్లలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. తల్లి బిడ్డ సంరక్షణలో అంగన్ వాడి కార్యకర్తలు పాత్ర ఎంతో ప్రాముఖ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా పోలీస్ ప్రవల్లిక, అంగన్వాడీ టీచర్స్, తల్లులు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ను మళ్లించాడనికి ప్రతిపాదన చేసిన. .జాయింట్ కమీషనర్ ట్రాఫిక్



శేరిలింగంపల్లి, మార్చి 20 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిదిలి ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి, అన్ని మార్గాల నుండి ఐకెయి రోటరీ వైపు వెళ్లే ప్రయాణికులు, మార్చి 22, 2024 నుండి ప్రారంభమయ్యే ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రయోగాత్మక ప్రాతిపదికన క్రింది మళ్లింపులను ప్లాన్ చేసినట్లు ప్రజలకు తెలియజేయడానికి ఈ నోటీసు ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో, ప్రయాణికులు ఈ క్రింది దారి మళ్లింపు మార్గాలను గమనించి, తదనుగుణంగా తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించారు.రూట్ 1 బయో డైవర్సిటీ జంక్షన్ నుండి ఐకెయి రోటరీ వైపు వచ్చే ట్రాఫిక్. సైబర్ టవర్‌లను చేరుకోవాలనే లక్ష్యంతో ఉన్న ప్రయాణికులు ఐకేయి అండర్ పాస్ రోడ్ ద్వారా తమ ప్రయాణాన్ని కొనసాగుతుంది.కేబుల్ బ్రిడ్జ్ వైపు దృష్టి సారించే ప్రయాణికులు ఐకెయి రోటరీ వద్ద కుడి మలుపు తీసుకోవాలి, కేబుల్ వంతెన వైపు తమ ప్రయాణాన్ని కొనసాగించడానికి రోటరీలోనే యాంటీ క్లాక్‌వైస్ దిశలో ముందుకు సాగాలి. ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు ఐకెయి రోటరీలో యు టర్న్ తీసుకునే అవకాశం ఉంది.రూట్ 2: సైబర్ టవర్స్ నుండి ఐకెయి రోటరీ వైపు వచ్చే ట్రాఫిక్. ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు ఐకెయి రోటరీ వద్ద యు టర్న్ తీసుకునే వెళ్ళాలి, కేబుల్ వంతెన వైపు వెళ్లే వాహనాల కోసం ఎడమ రహదారి ఉన్నది.బయో డైవర్సిటీ జంక్షన్‌ను చేరుకోవాలనే ప్రయాణికులు ఐకెయి అండర్ పాస్ రోడ్ ద్వారా వెళ్ళాలి.రూట్ 3:-మీనాక్షి జంక్షన్ నుండి బయో డైవర్సిటీ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్ ను, ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు నేరుగా ఐకెయి రోటరీ వద్దకు వెళ్ళాలి, సి-గేట్ 1వ యు టర్న్‌ను చేరుకున్న తర్వాత, బయో-డైవర్సిటీ జంక్షన్ వైపు వెళ్లడానికి అందుబాటులో ఉన్న మొదటి యు టర్న్‌ను ఉపయోగించాలి. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, పై ట్రాఫిక్ మళ్లింపులు, మార్చి 22, 2024 నుండి రాయదుర్గం ట్రాఫిక్ పీఎస్ సైబరాబాద్ పరిధిలో అమలులో ఉంటాయి. ప్రయాణికులు పైన తెలిపిన సూచనలను పాటించి ట్రాఫిక్ సాఫీగా సాగేలా ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని జాయింట్ పోలీస్ కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అమీన్ పూర్ అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, మార్చి 20 (తరణం ప్రతినిధి)పఠాన్ చేరు నియోజకవర్గంలో రామచంద్రపురం పట్టణంలో భారతీయ జనతా పార్టీ అమీన్ పూర్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ..అమీన్ పూర్ మండలంలోని పార్టీని బలోపేతం చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా మండల అధ్యక్షుడు ఈర్ల రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు మణికంఠ చారి, మండల ప్రధాన కార్యదర్శి సతీష్ ముదిరాజ్, పన్యాల రాజు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్, కృష్ణ, శ్రీహరి, శ్రీనివాస్ తిరుపతిరెడ్డి, రంజిత్, వెంకటేష్, శ్రీనివాస్, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు చేయూత 40వెలవిలువగల

## గ్రూప్స్ , డి ఎస్సి ,ఎస్ జి టి , స్టడీ మెటీరియల్స్ అందజేసిన కృష్ణంరాజు




ఖానాపూర్ మార్చ్ 20(తరణం బ్యూరో)పోటీ పరీక్షల్లో పాల్గొనే నిరుద్యోగ యువతకు 40 వేల రూపాయల విలువగల గ్రూపు 1,2,డిఎస్సి,ఎస్ జి టి,స్టడీ మెటీరియల్స్ మాజీ మంత్రి వ్యక్తిగత సహాయకులు కృష్ణంరాజు అందజేశారుఖానాపూర్ నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన నిరుద్యోగ యువతి యువకులకు 50 మందికి ఈ అవకాశం కలిగింది బుధవారం స్థానిక శాఖ గ్రంధాలయం ఆవరణలో స్తనికులచే అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ అన్ని ధానాల్లో కన్న విద్యా దానం గొప్పదని ఈ అవకాశాన్ని తనకు లభించినందుకు సంతోషంగా ఉందన్నారు. నిరుద్యోగ యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నిరుద్యోగ యువతకు విద్య పరంగా ఏవిధమైన స్టడీ మెటీరియల్ అవసరమున్న అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయం లో నీటి కొరత ఉందని చెప్పగా మూడు నెలల పాటు మంచి నీటి ని అందిస్తానని తెలిపారు ఈ ప్రాంతంలో గత కొన్నె%శీ%డ్లు గా కృష్ణంరాజు విద్యా అరోగ్య, నిరు పేద ప్రజలకు సహాయం చేసి తన ఉదారత ను చటు కోవడం పట్ల స్థానికులు అభినందిస్తున్నారు ఈ సందర్భంగా మెటీరియల్ అందుకున్న యువత మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు గా పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న, మెటీరియల్ లేక పోవడంతో కొంత మంది పోటీ పరీక్షలకు హాజరు కాలేక పోయారని అన్నారు స్టడీ మెటీరియల్ అందించిన కృష్ణంరాజు కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో,లైబ్రేరియన్ పృథ్వి రాజ్, దూడం శ్రీనివాస్, తోటసత్యం,నిమ్మల రమేష్,బీసీ రమేష్, రాకేష్,శ్రీనివాస్, రాజన్న, నరేందర్, రాజేందర్,రాజేశ్వర్,రవి, ఓ కే ఆర్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి కి 65 వేల వైద్య సహాయం అందజేసినమిత్ర బృందం



ఖానాపూర్ మార్చ్ 20(తరణం బ్యురో) నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి కలిసి చదువుకున్న పూర్వ మిత్రుల 1993,94 బ్యాచ్ తమతో పాటు చదువుకున్న పూర్వ మిత్రురాలు అనుప లక్ష్మి అనారోగ్యానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న విషయం తెలుసుకునీపూర్వ విద్యార్థులలో ఒకరైన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం అధ్వర్యంలో కలిసి విరాళంగా 65వెల రూపాయలు నగదు కుటుంబ సభ్యులకు అందచేశారు చైర్మన్ రాజుర సత్యం మాట్లాడు మాతో పాటు లక్ష్మణ చందా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మిత్రురాలు అనారోగ్యానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉండడం బాధాకరమన్నరు అందుకే పూర్వ మిత్రుల ఆధ్వర్యంలో వైద్య ఖర్చులకోసం విరాళం అందజేశామని అన్నారు ఈ కార్యక్రమంలో మెరుగు శ్రీను జోగు శ్రీను ప్రభాకర్ రాజ రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు

# వేసవి ఉష్ణోగ్రతలపై సమీక్ష సమావేశాలు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్






నిర్మల్ మార్చ్ 20(తరణం బ్యూరో)వేసవికాలం నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య, మున్సిపల్ శాఖల అధికారులతో వేసవినేపథ్యంలో చేపట్టవలసిన చర్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి నేపథ్యంలో ఎండల తీవ్రత ఎక్కువగా

ఉన్నందున వడదెబ్బ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో గ్రామా, వార్డు సభలు నిర్వహించి ఎండల తీవ్రత, తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అలాగే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యకూడళ్ళు, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో ఉచిత ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాల ముఖ్య కూడళ్లలో ఎండ తీవ్రత నుండి రక్షణ, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ద్వారా రూపొందించిన ఆడియోను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వడదెబ్బకు గురైన వారికి సూచించాల్సిన జాగ్రత్తలపై ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్లకు, హెల్త్ సూపర్వైజర్ లకు శిక్షణలు అందించాలని అన్నారు. పని ప్రదేశాలలో కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా బస్ స్టాండులు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రదేశాలు, కార్యాలయాలు, దేవాలయాలు వంటి ప్రదేశాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత తాగునీటి సౌకర్యం, చలివేంద్రం ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ త్రాగునీరు ప్రతి ఇంటికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి సమస్యల పరిష్కారం, తక్షణ సహాయం కోసం ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ - 6305646600 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. అలాగే వేసవిలో అగ్ని ప్రమాదాలు అధికంగా జరిగే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాలలో జంతువులకు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని అటవీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, డీ.ఆర్.డీ.వో విజయలక్ష్మి, జిల్లా వైద్యశాఖ అధికారి ధన్ రాజ్, జిల్లా పరిషత్ సీ.ఈ.వో గోవింద్, తహసీల్దార్లు, ఎం.పీ.డీ.వో లు, మున్సిపల్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ ప్రజల ఇబ్బందులు తొలగేందుకు మున్సిపల్ పార్కులో పారిశుద్ధ్యం



ఖానాపూర్ మార్చ్ 20(తరణం బ్యూరో)ఖానాపూర్ పట్టణంలోని మున్సిపాలిటీ ఉద్యానవనం పార్కులో పార్కులో మార్నింగ్ వాక్ ప్రజలకు ఇబ్బందులు కలక్కుండా చైర్మన్ రాజురాసత్యం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు సందర్భంగా మాట్లాడుతూ పార్కులోకి వచ్చే ప్రజలకు వృద్ధులకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పార్కులో చెత్తాచెదారం నిల్వ ఉండకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు జన్నారపు శంకర్ మున్సిపాలిటీ సిబ్బంది మనాలా శంకర్ ఐ కే పి నారాయణ గంగాధర్ తదితరులు పాల్గొన్నారుబి

# అక్రమ షెడ్డు ను తొలగించాలి, ప్రజావాణిలో పిర్యాదు చేసిన పట్టించుకోని..జిహెచ్ఎంసి అధికారులు



శేరిలింగంపల్లి, మార్చి 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో గల కైలాస్ నగర్ లో అమీన్ పూర్ వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న బచ్ పన్ స్కూల్ లో దాదాపు రెండు, మూడు వందల మంది చిన్న పిల్లలు చదువుకుంటున్నారు. ఒక పక్కా స్కూలు నడుస్తుండగానే స్కూలు భవనము పైన భారీ షెడ్డు నిర్మాణం చేస్తున్నారు అభం శుభం తెలియని చిన్నచిన్న పిల్లలు ఆడుకుంటూ ఉంటారు. ఈ భవనం పైన షెడ్డు వేస్తుంటే ఏమైనా జారీ కిందపడినచో భావిభారత పౌరులకు అన్యాయం జరుగుతుంది భవనంపైన వేసే షెడ్డు కు ఎలాంటి ఫిట్నెస్ ఉండదు గట్టిగా గాలి వాన వచ్చినచో కింద పడుతుంది, అభం శుభం తెలియని చిన్నచిన్న పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఎంతైనా ఉన్నది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నేను ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది, అధికారులు ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేరు ఉన్నత అధికారులు పట్టించుకోని షెడ్డు ను వెంటనే తొలగించవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ప్రజల కోసం రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సీఎంఆర్ షాపింగ్ మాల్ ను కాట శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించిన..మంత్రి దామోదర్ రాజనర్సింహ



పఠాన్ చేరు, మార్చి 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బీహెచ్ఈఎల్ సర్కిల్ హెచ్.పి పెట్రోల్ బంక్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాల్ ను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ, పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంబిసి ఛైర్మన్ జైపాల్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

21.03_Thur-Tharanam 1-8.qxd 3/20/2024 8:42 PM Page 6



## డబుల్ బెడ్ రూమ్ నీటి సమస్యపరిశీలించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



ఖానాపూర్ మార్చ్ 20(తరణం బ్యూరో)ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలోనీటి సమస్యతో పాటు పలు సమస్యలను నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ఫైజాన్ అహ్మద్ బుధవారం పరిశీలించారు అక్కడ గల సమస్యలన్నీ స్థానిక మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం కమిషనర్ మనోహర్ గౌడ్ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న నీటి సమస్య, నీటి సంపులు, బోరు మోటార్ల నీటి సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైతే మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని చైర్మన్ అన్నారుసమస్యలను త్వరలో పరిష్కరించాలని అదనపు జిల్లా కలెక్టర్ కి వివరించారుఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్ కిషోర్ నాయక్ మున్సిపాలిటీ డీ ఈ సంతోష్ జాదవ్ , ఆర్ ఎం డి ఈ అశోక్ కుమార్ మల్లారెడ్డి మిషన్ భగీరథ డిపార్ట్మెంట్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారుబి

## పరిశోధనలో శాస్త్రీయతలపై పెరుగుతున్న అవగాహన

## సదస్సులలోపాల్గొన్న..తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర్ రావు

శేరిలింగంపల్లి, మార్చి 20 (తరణం ప్రతినిధి):హెచ్ సి యు లో ప్రపంచం నిత్యం నూతన సత్యాలను ఆవిష్కరించు కోవడం వల్లనే అభివృద్ధి సాధ్యమని, దీనికి మూలమైంది పరిశోధనలనీ, ఆ పరిశోధనలే మానవాళిని మహోన్నత స్థానానికి తీసుకొని వెళు తున్నాయని హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురం వారు బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అతిథి ఉపన్యాసంలో భాగంగా హెచ్ సియు నుండి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి అంతర్జాలం ద్వారా ప్రసంగించారు. కొత్తగా ఏర్పడిన ఆ విశ్వవిద్యాలయంలో తెలుగు చదువుతున్న విద్యార్థులకు 'పరిశోధన, మెళకువలు' అనే పేరుతో పరిశోధన పట్ల అవగాహన కోసం ఈ ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ గరికపాటి గురజాడ తెలిపారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తన ప్రసంగంలో శాస్త్రీయ విధానమే పరిశోధన అనీ, దాని కోసం ఎంతో అనుభవంతో అందించిన పుస్తకాలు, ప్రసంగాల ద్వారా పరిశోధనల్లోని మెళకువలను గ్రహించాలని అన్నారు. తెలుగులో సాహిత్యం, భాష, జానపద సాహిత్యం, సంస్కృతీ, చరిత్రలనే విభాగాలుగా పరిశోధనలు జరుగుతుంటాయనీ, భాషా సాహిత్యాల పరిశోధనలకు సమాజమే ప్రయోగశాల వంటిదనీ ఆచార్య దార్ల వివరించారు. క్షేత్ర పర్యటనలో సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందే పరిశోధనలు మౌలికమైన అంశాలను అందిస్తాయనీ, అటువంటి వాటిని పరిమాణాత్మక పరిశోధన (క్వాంటిటేటివ్ రీసెర్చ్)లని పిలుస్తారన్నారు. సమస్య పరిష్కారానికి, సత్యాన్వేషణకు క్షేత్ర పర్యటన ద్వారా అనుభవ పూర్వకంగా ప్రయత్నించే పద్ధతి దీని ద్వారా జరుగు తుందన్నారు. భాషలో, సంస్కృతిలో వస్తున్న మార్పుల్ని కనుగొనడానికి పరిమాణాత్మక పద్ధతి ఉపయోగపడుతుందని ఆచార్య వెంకటేశ్వరరావు వివరించారు. అప్పటికే ఉన్న వివిధ సిద్ధాంతాలను, చారిత్రక స్థితిగతులను ఆధారంగా చేసుకుంటూనే జీవిత చరిత్రలను, కావ్య పరిణామాలను, వాటి కార్య కారణాల తాత్విక పరిణామాలను గుణాత్మక పరిశోధన (క్వాలిటేటివ్ రీసెర్చ్) పద్ధతి వల్ల తెలుసుకోవచ్చని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహరణంగా వివరించారు. ప్రస్తుతం తెలుగు భాషా సాహిత్యల పరిశోధనల్లో పునర్ వైభవాన్ని పొందటానికి




దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో యువకులు, అధ్యాపకులుగా ప్రవేశించటంతో తెలుగు పరిశోధనలల్లో కొత్త ఆశలు కనిపిస్తున్నాయన్నారు. సైన్స్, సామాజిక శాస్త్రాలలో జరిగే పరిశోధనల మాదిరిగానే తెలుగు భాషా సాహిత్య రంగాలలో కూడా శాస్త్రీయంగా జరగాలనే తపనతో శైలీ పత్రాలను అనుసరించడం, పరిశోధన పత్రం, సిద్ధాంత గ్రంథాన్ని రాసే పద్ధతులపై ప్రత్యేక శిక్షణను తీసుకోవడం వంటివన్నీ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ కనిపించడం మంచి పరిణామమని ఆచార్య దార్ల పేర్కొన్నారు. హెచ్ సియు, ఉస్మానియా, యోగి వేమన, ఆంధ్ర, ఢిల్లీ, మద్రాసు, కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయాల్లో ఈ మధ్య తెలుగు పరిశోధనలపై సదస్సులు, వర్క్ షాపులు, ప్రత్యేక ఉపన్యాసాలు జరుగుతున్నాయని, అది తెలుగు పరిశోధనకు శుభపరిణామమని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. పరిశోధక విద్యార్థులు వివిధ అంశాలపై చర్చించి, తమకు వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ స్వాగతం పలికి, వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో సత్వర న్యాయం జరిగేందుకు చర్యలు తీసుకోవాలి

### ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



నిర్మల్ మార్చ్ 20 (తరణం బ్యూరో) ప్రజలకు పోలీస్ స్టేషన్లో సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు బుధవారం నెలవారి సమీక్ష సమావేశంలో ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా కేసులు వెంటనే పరిష్కరించి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజల్ని పరిరక్షించాల్సిన బాధ్యత పోలీసులదేనని అన్నారు ఈ మేరకు సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు యువతకు సమీక్ష సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు ఆయన సర్కిల్ పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసుల్ని పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారుత్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృశ్య అప్రమత్తంగా ఉండి సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించి శాంతి భద్రతలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఎన్నికల సమయంలో గొడవలు జరగకుండా సోషల్ మీడియా సందేశాలు వీడియోలు వైరల్ చేసే విషయాలను ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు ఈ సమావేశంలో బైంసా ఎస్పి కాంతి పాటిల్ నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి డి సి ఆర్ పి డి ఎస్ పి రవీందర్ రెడ్డి నిర్మల్ పట్టణ గ్రామీణ సీఐలు అనిల్ శ్రీనివాస్ పైసా పట్టణ గ్రామీణ సీఐలు రాజారెడ్డి శ్రీనివాస్ ఖానాపూర్ సిఐ సైదారావు సోన్ సిఐ నవీన్ కుమార్ ముధోల్ మల్లేష్ జిల్లాలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేయాలి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

నిర్మల్ మార్చ్ 20(తరణం బ్యూరో)యాసంగి -2024 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వరి ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ పై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో 203 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన తర్వాతే రైతులకు ధాన్యం బస్తాలు పంపిణీ చేయాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు వరి రేట్లు, ఇతర సమాచరం తెలియజేసెలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అనంతరం సిస్టమాటిక్ ఓవర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పర్టిసిపేషన్ (స్వీప్) ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల పై సమావేశం నిర్వహించారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటర్లకు అవగాహనా కల్పించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్వీప్ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని




అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీ.ఆర్. డీ.వో విజయలక్ష్మి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని నందిత, మార్కెటింగ్ ఏ.డీ.ఎం అశ్వక్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం గోడన్ తనిఖీ చేసిన కలెక్టర్





నెల్లూరు మార్చి 20(తరణం బ్యూరో )2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మద్యం గోడౌన్, తయారీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ తనిఖీ చేశారు.బుధవారం నెల్లూరు రూరల్ మండల పరిధిలోని దేవరపాలెం వద్ద గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మద్యం గోడౌన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోడౌన్ లోని రోజువారీ మద్యం ఓపెనింగ్ స్టాక్, క్లోజింగ్ స్టాక్ వివరాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిపో మేనేజర్ నాగ మల్లేశ్వర రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వాహనాల రాకపోకల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. గోడౌన్ లో మద్యం నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ తరలింపు, నిల్వ చేయడంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సర్వేపల్లి లోని ఎస్ ఎన్ జే డిస్టీలరీ మద్యం తయారీ కేంద్రాన్ని పరిశీలించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగ మల్లేశ్వర రెడ్డి, సిఐలు శీను బాబు, రేఖ, గౌరీ, ఎస్సై పివి శేషయ్య, అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్, సూపర్వైజర్ రామారావు తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ఎన్నిక.



కడప మార్చి 20, (తరణం విలేఖరి) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి జిల్లా కమిటీని బుధవారం నియమించారు. వీరందరూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసి రాబోయే ఎన్నికలలో కడప అసెంబ్లీ అభ్యర్థి, పార్లమెంట్ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ తెచ్చేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు.కడప నగర కమిటీలలో వివిధ పదవులలో నియమించడం జరిగినది. 1. కత్తి రవింద్ర (అలియాస్ కె.విద్యాసాగర్)తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు2. గంగవరం రాజశేఖర్ రెడ్డితెలుగుదేశం పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు

3. బసిరెడ్డి పోలిరెడ్డితెలుగుదేశం పార్టీ కడప జిల్లా కార్యదర్శి4. మజ్జారి జయరాం తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు5. పరిటాల వెంకట రమణయ్య తెలుగుదేశం పార్టీ కడప నగర కమిటి కోశాధికారి6. పఠాన్ మన్సూర్ అలీ ఖాన్ తెలుగుదేశం పార్టీ కడప నగర కమిటి ఉపాధ్యక్షులు7. గండికోట వెంకట సుబ్బయ్యతెలుగుదేశం పార్టీ కడప జిల్లా బిసి. సెల్ ఉపాధ్యక్షులు8. గంపా వీరయ్య తెలుగుదేశం పార్టీ కడప నగర కమిటి కార్యనిర్వాహక కార్యదర్శి9. ఎం.శ్రీధర్తెలుగుదేశం పార్టీ కడప జిల్లా కార్యదర్శి10. డా.జిలాని బాషతెలుగుదేశం పార్టీ కడప నగర కమిటి అధికార ప్రతినిధి కమిటీలను పదవులు పొందిన వారు . మేమందరము తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కృషి చేస్తామని ఎన్నికైన నాయకులన్నారు. మాకు నగర కమిటీలో పదవులు కల్పించడానికి కృషిచేసిన ప్రతి ఒక్క నాయకునికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికైన నాయకులందరూ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని ఘనంగా సన్మానించారు

## రోడ్లపై విచ్చలవిడిగా పశువులు

### తరచూ ప్రమాదాలకు కారణమౌతున్న వైనం
### అధికారుల ఆదేశాలను పట్టించుకోని
### పశు యజమానులు





రాజంపేట. మార్చ్. 20(తరణం(ప్రతినిది)రాజంపేట పట్టణంలో పశువులు, కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ వాహనదారులకు, ప్రజలకు ఆటంకాలు కలిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అడపా దడపా వాహనదారులకు రోడ్డు ప్రమాదాలకు కూడా కారణమవుతున్నాయి. అదేవిధంగా పశువులకు కూడా గాయాలు కావడం జరుగుతుంది. ఇటీవల కాలంలో రాజంపేట పట్టణంలో పశువుల విహారం మరీ శృతి మించుతోంది. కడప, తిరుపతి ప్రధాన రహదారి తో పాటు వీధుల్లో సైతం అడ్డదిడ్డంగా తిరుగుతూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ వాహన చోదకులకు చికాకు కలిగిస్తున్నాయి. పశువులు రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్న కారణంగా.. ప్రమాదాలను నివారించేందుకు గో సంరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాలలో గోవుల కొరకు నీటి తొట్లతోపాటు దానా కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పశువులు ఆ ప్రాంతానికే పరిమితం అవ్వకుండా ప్రధాన రహదారిలోనూ, పురవీధుల్లోనూ తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్నాయి.అధికారుల ఆదేశాలను పట్టించుకోని యజమానులు పట్టణంలో పశువుల బెడద పట్ల పలుమార్లు వార్తాపత్రికలలో ప్రచురితమయ్యాయి. మునిసిపల్ అధికారులు స్పందించి పశు యజమానులకు కొంత గడువు ఇచ్చి, గడువు లోపల తమ పశువులను తీసుకెళ్లాలని, రోడ్లపై వదలకుండా జాగ్రత్తలు పాటించాలని నోటీసులు ఇచ్చి సూచించారు. ఆదేశాలను అతిక్రమిస్తే తామే స్వయంగా పశువులను పట్టి గోశాలకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. అయినప్పటికీ పశు యజమానులలో స్పందన లేదు. అధికారుల ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ పశువులను విచ్చలవిడిగా రోడ్లపైకి వదిలి వేస్తున్నారు. దీంతో పట్టణ ప్రజలు అసహనానికి గురవుతున్నారు.ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న పశు వులను రోడ్లపై తిరగకుండా నియంత్రించేందుకు మునిసిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పశువుల బెడద నుంచి రక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి

## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలి
## కాపీయింగ్ ను పూర్తిగా అరికట్టాలి
## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్





అన్నమయ్య మార్చి 20( తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లాలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం లక్కిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ బాలికలు మరియు బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద కొంతమంది బయట వ్యక్తులు గుంపుగా ఉండడంపై విద్యాశాఖ మరియు పోలీస్ అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వెలిబుచ్చారు. బయట వ్యక్తులందరినీ పరీక్షా కేంద్రాలకు దూరంగా పంపించాలని, పరీక్ష మొదలైన పిదప కేంద్రాల్లోకి ఇతరులు ఎవరిని అనుమతించరాదని సూచించారు. కట్టుదిట్టంగా పరీక్షలను నిర్వహించాలని డిఈఓ ను ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు ఉదయం ఎన్ని గంటలకు మొదలవుతాయి, పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను ఎన్ని గంటలకు అనుమతిస్తున్నారు, కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస సౌకర్యాలు ఉన్నాయా, త్రాగునీరు, వైద్య శిబిరం ఏర్పాటు తదితరాలపై పరీక్షా కేంద్రం హెడ్మాస్టర్, ఇన్విజిలేటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా జరుపుటకు చీఫ్ సూపరింటిండెన్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలను " నో ఫోన్ జోన్ " గా ప్రకటించడం జరిగినదని మరియు ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీస్ మరియు విద్యాశాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రానికి ఎవ్వరు కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లకూడదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం నందు అవసరమైన విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానిక పోలీస్ అధికారికి సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని విద్యాశాఖ మరియు పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో కాపీయింగ్ ను పూర్తిగా అరికట్టాలని, కాపీయింగ్ ప్రోత్సహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శివప్రకాష్ రెడ్డి, చీఫ్ సూపరింటిండెంట్లు, పోలీస్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మమ్మ వార్షికోత్సవం లో పాల్గొన్న ఎంపీ డా.భీశెట్టి వెంకట సత్యవతి దంపతులు



(అనకాపల్లి.మార్చి20,తరణం ప్రతినిధి)బయ్యవరం గ్రామంలో బుధవారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతమ్మ,డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు. ముందుగా ఎంపీ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి వారిచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ దంపతులను సాల్వతో సత్కరించి అమ్మవారి ప్రతిమను బహూకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మరియు అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ పూడిక తీసివేత చేపట్టాలి

## - వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య



బ్రహ్మంగారి మఠం, మార్చి 20(తరణం విలేఖరి) : ఐదు రోడ్ల కూడలిలో ఉన్న ప్రధాన కాలువ వ్యర్థాలతో నిండి దుర్వాసన వెదజల్లుతుంది. స్థానిక వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య మాట్లాడుతూ అధికారులు ఈ రహదారి మీదుగానే ఆఫీసులకు వెళ్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆయన ప్రధాన కాలువను పరిశీలించి సంబంధిత అధికారులు కాలువ పూడిక తీసివేత చేపట్టాలని విన్నవించారు.

# మాదకద్రవ్యాలు వాడటం వలన ఆరోగ్యానికి కలిగే దుష్ప్రభావాలపై అవగాహన

## కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత



రాజంపేట.మార్చి.20 (తరణం ప్రతినిధి)రాజంపేట అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం బుధవారం స్పెషల్ క్యాంప్ సందర్భంగా మద్యపానం ధూమపానం మాదక ద్రవ్యాలు వాడటం వలన ఆరోగ్యానికి కలిగే నష్టాలపై ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ర్యాలీ కార్యక్రమంలో మద్యపానం వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ వాటికి దూరంగా ఉండాలని, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు విద్యార్థులు అవగాహన తెలపాలన్నారు. మద్యం సేవించడం వల్ల కాలేయం, గుండె ,ఇతర ముఖ్యమైన అవయవాలు దెబ్బతింటాయనీ, అంతేకాకుండా కాలేయ క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందనీ, మానవ దృష్టికి మరియు మెదడుకు ప్రభావితం చేస్తుందన్నారు. ఆరోగ్యం క్షీణించడం వల్ల ఆర్థిక పరిస్థితి దెబ్బతిని కుటుంబంలో పిల్లల జీవితంపై ప్రభావం చూపుతుందన్నారు. ధూమపానం వల్ల కూడా ఎన్నో ఆరోగ్య నష్టాలు ఉన్నాయనీ, శ్వాసకోస అంటు వ్యాధులు మరియు నిమోనియా వంటి వ్యాధులు, గుండె జబ్బులు, అలాగే పీల్చే వారే కాకుండా అనారోగ్యానికి ఇతరులు కూడా గురవుతారనీ, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ మొదలగు వ్యాధులు సులభంగా సంక్రమిస్తాయనీ, ఈ వ్యాధుల అరికట్టడానికి ప్రతి ఒక్కరు కొన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యం బీడీలు సిగరెట్లు ఇంట్లో ఉంచరాదనీ, ఎక్కువగా పళ్ళు నీళ్లు తీసుకోవాలనీ, మద్యం, పొగాకు, మాదక ద్రవ్యాలను తీసుకోమని ఎవరిని ప్రోత్సహించ వద్దని, మానసిక తత్వవేతలను పునరావాస కేంద్రాలకు వెళ్ళటం మొదలగు వాటితో నివారించవచ్చు అన్నారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ స్పెషల్ క్యాంప్ కార్యక్రమ%శీ% లొ నిర్వహణ అధికారి వై .ప్రదీప్ కుమార్ అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం , విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# భద్రతా బలగాల కవాతు

## సీఐ వేణుగోపాల్ రెడ్డి



నెల్లూరు మార్చి 20(తరణం బ్యూరో ) సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు అందరూ సహకరించాలని గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర సాయుధ బలగాల కవాతు విందూరు పంచాయతీ,చెన్నూరు పంచాయతీలోని పురవీధుల్లో కేంద్ర బలగాలతో కావాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ సీఐ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రశాంత వాతావరణంలో, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలు జరగాలన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసు కుంటామన్నారు.గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమం లో గూడూరు రూరల్ ఎస్సై విజయ్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కడప నగరంలో తీవ్ర నీటి ఎద్దడి



కడపమార్చి 20(తరణంవిలేకరి) కడప నగరంలో నీటి ఎద్దడిని నివారించడంలో ప్రభుత్వంతీవ్రంగా విఫలం చెందిందని టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరెడ్డిలు వేర్కొన్నారు. ఈరోజు తమ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారం మాట్లాడుతూ తాము నగరంలోని ఖరీల్ నగర్లో పర్యటిస్తున్న సందర్భంగా అక్కడి ప్రజలు నీటి ఎద్దడి నమస్యను తమదృష్టికి తీనుశ వచ్చారని అన్నారు. కనీనల నాలుగైదు రోజులకు కూడా నీళ్లు రావడంలేదని ప్రాంత వాసులు గగ్గోలు పెట్టారన్నారు. నీటి ఎద్దడి నివారించకపోగా దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం అత్యంత దారుణమన్నారు. ఈ విషయమై కలెక్టర్, కమిషనర్ దృష్టికి తీసుకెళతామన్నారు. నగరంలో గంజాయి ఎక్కువైపో యిందని, మొన్న రాత్రి ఒక యువకుడు మసీదు నుంచి బయటికి వస్తూ ఉంటే కొంత మంది అతన్ని బ్లేడుతో విచక్షణ రహితంగా దాడి చేశారని దీంతో ఆ వ్యక్తి హాస్పిటల్కు చేర్పించారని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించినట్లు తెలిపారు. కడప లో గంజాయిని ఆరికట్టు యువతను కాపాడాలని కోరారు. రక్షిత అనే అమ్మాయిని పులి చంపేస్తే అక్కడ పులులను పట్టుకుని అందులో ఒక పులి గోర్లు పావను చంపిన పులి ఫారెన్సీ ల్యాబ్లో నిర్ధారించాడన్నారు.. అదే ఐదు సంవత్సరాల క్రితం వివేకానంద హత్య చేస్తే ఇంతవరకు పట్టుకోకపోవడం శోచనీయమన్నారు. దీన్నిబట్టి చూస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో, జిల్లాలో ఏ విధంగా నడుస్తుందో, అధికారులు ఏ విధంగా అర్థమవుతుందన్నారు. ప్రచారంలో అధికారులు పక్షపాత వైఖరినిఅవలంభిస్తున్నారని ఎన్నికల నిబంధనలు అందరికీ సమానంగాఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలునివారించడంలో ప్రభుత్వం విఫలమైంది అని మోడల్ ఆఫ్ కోడ్ అందరికీ సమానంగా ఉండాలి టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలియజేశారు

# పాత జీప్ వేలం

## - స్టేట్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ ఏ . చంద్రశేఖర్

ఏలూరు, మార్చి , 20 (తరణం ప్రతినిధి): ఏలూరులోని అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ టాక్స్ ఆఫీస్ లోని పాత జీప్ ను ఈ-ఆక్షన్ లో ఈనెల 27వ తేదీ న వేలం వేస్తున్నామని ఏలూరు జిల్లా స్టేట్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ ఏ . చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఏలూరులోని నరసింహారావుపేట, ఉషాబాల కాంప్లెక్స్ లో స్టేట్ టాక్స్ ఏలూరు 1 సర్కిల్ ఆఫీస్ లో కార్యాలయం పనివేళల్లో జీప్ 6686 ను పరిశీలించుకోవచ్చున్నారు. ఈ-ఆక్షన్ లో పాల్గొనదలచిన వారు ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వెబ్సైటు నందు జరిగే ఈ-ఆక్షన్ లో పాల్గొనవచ్చున్నారు. యాక్షన్ ఐడి నెంబర్ :23532 ద్వారా సమాచారం పొందవచ్చున్నారు.

Konugolu.ap.gov.in

# ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

## జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కడప మార్చ్ 20 (తరణం క్రైమ్ రిపోర్టర్)సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసాకల్పించేందుకు , ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా,శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు.ఎన్నికలనుప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూసహకరించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు.బుధవారం రోజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం పరిధిలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన మోరగుడి, గూడెం చెరువు, నాగుల కట్ట లలో కేంద్ర సాయిధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బంది తో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రొబేషనరి డి.ఎస్పీ శ్రీకాంత్, జమ్మలమడుగు అర్బన్ సి.ఐ కరుణాకర్, ఎస్.ఐ లు సుబ్బారావు, హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.లి కమలాపురం నియోజకవర్గం వి.ఎన్ పల్లి పరిధిలో ఫ్లాగ్ మార్చ్ :వి.ఎన్ పల్లి పరిధిలోని గోనమాకుల పల్లి, తలపనూరు గ్రామాలలో పోలీస్, కేంద్ర సాయిధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవాలని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎస్.ఐ వెంకట్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

21.03_Thur-Tharanam 1-8.qxd 3/20/2024 8:42 PM Page 8



# ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

## -రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మార్చి 20 (తరణం బ్యూరో): కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సాధారణ ఎన్నికల దృష్ట్యా.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాకేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిష్పక్షపాతంగా చేపట్టడం జరుగుతోందన్నారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ నిర్వహించుకోవాలంటే తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం అభ్యర్థులు ప్రచార నిమిత్తం వినియోగించే బ్యానర్లు, జెండాలు, టోపీలు, వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించే అడ్వర్టైజ్మెంట్స్ లకు సంబంధించిన రేటింగ్ కార్డు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. సంబంధిత రేటింగ్ కార్డు ప్రకారమే తొలుతగా అనుమతి తీసుకొని ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. పార్టీ అభ్యర్థులు పర్మిషన్ తీసుకున్న ప్రకారమే ఖర్చు చేయాలన్నారు. పార్టీల అభ్యర్థులు సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే 48 గంటల ముందే అనుమతులు తీసుకొని సభలు నిర్వహించుకోవాలన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నాయన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆన్లైన్లో వివిధ రకాల పర్మిషన్ల కొరకు సువిధ యాప్ ద్వారా ఎలా దరఖాస్తు చేసుకోవాలనే విషయంపై రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు.జిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల్ యాప్ ద్వారా, లేదా కమాండ్



కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 లేదా కాల్ సెంటర్ నెంబర్ : 08562-315672 కు కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అన్ని నియోజకవర్గాల్లో ఆర్ఓలు, ఏఆర్వోలు.. తమకు సంబంధించిన విధులను సిబ్బందితో సమన్వయంతో వ్యవహరించి ఎన్నికల విధుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ టీం, తదితర టీముల సభ్యులందరూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా సూచనలిస్తున్నామన్నారు.ఈవీఎంల గోడౌన్ల పరిశీలనఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న ఈవీఎం గోడౌన్లను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు... నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ తో కలిసి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా చర్యలను ఆరా తీసిన ఆయన.. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.హరి ప్రసాద్ (తెదేపా), కానుగ దానం (బీఎస్పీ), జి. లక్ష్మణ్ రావు (బిజెపి), ప్రసాద్ గౌడ్ (కాంగ్రెస్), ఎం. మల్లికార్జున (వైఎస్ఆర్ సిపి), డా.బి శ్రీనివాసులు (ఆప్) జి.చంద్రశేఖర్ (సీపీఐఎం) తదితరులతో పాటు.. ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రవీంద్ర రాజు కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి





అన్నమయ్య మార్చి 20( తరణం బ్యూరో) టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అయిన క్రమంలో బాబు గారి అరెస్టు తట్టుకోలేక గుండెపోటుకు గురై మరణించిన రాజంపేట నియోజకవర్గం, వీరబల్లి మండలం గుర్రప్పగారి పల్లె పంచాయతీకి చెందిన ఎం.రవీంద్ర రాజు గారి చిత్రపటానికినారా భువనేశ్వరి పూలమాల వేసి ఘనం గానివాళులు అర్పించారు . వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు అసెంబ్లీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు. రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి

## ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలి సి విజిల్ యాప్ లో వచ్చే పిర్యాదులపై తక్షణం స్పందించాలి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

అన్నమయ్య మార్చి 20( తరణం బ్యూరో)ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వివిధ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే సాధారణ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎన్సిసి వైలేషన్స్ జరిగినట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించకూడదన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించకూడదన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణం స్పందించి సకాలంలో



సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన సి - విజిల్, నో యువర్ కాండిడేట్, ఓటర్ హెల్ప్ లైన్, వంటి యాప్ లను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, వాటి ద్వారా చాలా సమాచారాన్ని పొందవచ్చునన్నారు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిరోజు వార్తా పత్రికలలో వచ్చే అడ్వర్స్ న్యూస్ పై అధికారులు వెంటనే స్పందించాలన్నారు.జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు ఎం సి సి వై లైసెన్స్ జరగకుండా ఎప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులు పోలీస్ చెక్ పోస్ట్ లను తరచూ విజిట్ చేస్తూ ఉండాలని ప్రతి చెక్ పోస్ట్ నందు వీడియోగ్రఫీ చేయించాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫార్మ్ పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నామినేషన్లు స్వీకరణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నామినేషన్ జరిగే సమయంలో వీడియో గ్రఫీ, ఫోటో గాఫీ తప్పక చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఏ ఎస్ పి డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డిఓలు రంగస్వామి, హరిప్రసాద్, మోహన్ రావు, ఆర్వోలు, నోడల్, అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా

## -పట్టపగలే హల్ చల్ -అటువైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం - అక్రమ ఇసుక రవాణా తో లక్షల రూపాయలు ఆదాయం సొమ్ము చేసుకుంటున్న అక్రమ దారులు





సిద్ధవటం మార్చి20(తరణం విలేకరి) సిద్ధవటం మండలం దేగల వారి పల్లె గ్రామపంచాయతీ పెన్నా నధి నుండి పట్టపగలే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అక్రమ రవాణా చేస్తున్న అధికార యంత్రాంగం చూసి చూసినట్లు ఉన్నారని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. గ్రామ సచివాలయంలో అన్ని శాఖల అధికారులు

ఉన్న ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న దరిదాపుల్లోకి పోవడం లేదని సామాన్య ప్రజలు గుసగుసలాడుతున్నారు. బడా బాబులకు ఒక న్యాయం నిరుపేదలకు ఒక న్యాయమా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఇంటి అవసరాలు నిమిత్తం ఇసుక దొరకని పరిస్థితిని ఉన్న అక్రమ రవాణా చేసే వారికి మాత్రం ఇబ్బంది లేకుండా చేసుకుంటున్నారు. దోచుకున్న వారికి దోచుకున్నట్లుగా వ్యవహారాలు ఉన్నాయని నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలంటే ఒక ట్రాక్టర్ విలువ దాదాపు 3000 రూపాయలు కొనుగోలు చేస్తున్నామని అక్రమ దారులు పట్టపగలే ప్రభుత్వ సొమ్ము లూటీ చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి నాగరాజును వివరణ కోరగా దేగనవారిపల్లె పెన్నా నది నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు మాకు సమాచారం అందిందని ఆ ప్రాంతాలలో రవాణా జరగకుండా చూస్తామని రాత్రి వేళలో కూడా ఆ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలియజేశారు.

# సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అనుమతులు తప్పని సరి

రాయచోటి మార్చి 20 (తరణం బ్యూరో) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2024 వ సం. మే 13 వ తేదీన జరిగే పార్లమెంటు , సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పలు రాజకీయపార్టీల అభ్యర్థులు వారి కార్యకర్తలు ఎన్నికల కమీషన్ వారు విధించిన మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ , ఎన్నికలకు సంబంధించిన వాహనాల అనుమతులు, ఇంటి ఇంటి ప్రచారం చేయుటకు, లౌడు స్పీకర్ అనుమతి వాటికి సంబంధించిన వివరముల గురించి గురువారం ఉదయం 10.00 గంటలకు సబ్ కలెక్టర్ వారి కార్యాలయం నందు సమావేశం రిటర్నింగ్ అధికారి వారి సమక్షంలో నిర్వహించడమైనది.ఈ సమావేశమునకు సబ్ డివిజినల్ పోలీస్ అధికారి చైతన్య , మోటార్ వెహికల్ ఆధికారి, తహాశీల్దార్ మరియు ఇతర ఆధికార్లు ఈ క్రిండి విషయాల గురించి తెలపడమైనది. 2024 జనవరి 02 ఈ సి ఐ న్యూఢిల్లీ నెంబర్ 437/6/ఐ ఎన్ ఎస్ టి/ఈ సీఐ/ఎఫ్ యు ఎన్ సి టి/2024(క్యాంపెయిన్) లకు లోబడి అనుమతులు తప్పని సరిగా అనుమతి తీసుకోవాల్సిన అంశాలు:లౌడు స్పీకర్ ఉపయోగిస్తూ ఏర్పాటుచేసే ఎన్నికల ప్రచారం, సమావేశములు కొరకు, వాహనముల వినియోగం, ఇంటింటి ప్రచారం, కరపత్రాలు పంపిణీ, స్టేజి మరియు బారికేడ్ల నిర్మాణం , తాత్కాలికంగా ఏర్పాటు చేసుకునే పార్టీ కార్యాలయం మొదలగు అనుమతుల కొరకు రాజకీయ ప్రతినిధులు లేదా వారి కార్యకర్తలు సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేయవలసి ఉన్నధి. ఎన్నికల ప్రచారము నకు గాను ఈ యాప్ ద్వారా మొత్తం 19 రకముల అనుమతులు పొందవచ్చును. ర్యాలీలు నిర్వహించు సమయం మరియు ప్రదేశం ఖచ్చితంగా తెలియజేయాలి. లౌడు స్పీకర్ తో రోడ్డు కూడళ్లలో మీటింగ్ ల ఏర్పాటు కొరకు స్టానిక డిఎస్పి వారిచే అనుమతి తీసుకోవాలి. అలాగే స్కూల్, పరీక్షల జరుగు స్కూల్ మరియు దేవాలయాల వద్ద ఎటువంటి లౌడు స్పీకర్ తో ర్యాలీలు నిర్వహించుటకు వీలులేదు. వాహనములకు అనుమతి కొరకు రిటర్నింగ్ అధికారి వారి అనుమతి తీసుకోవలెను. అలాగే వాహనము ఉపయోగించుకునే అనుమతి కొరకు డ్రైవింగ్ లైసెన్సు, వాహన ఆర్. సి ని సువిధ యాప్ నందు దరఖాస్తు సమయం లో జత పరచ వాలయును. వాహనములో ప్రయాణించు ప్రయాణీకుల సంఖ్య మరియు దరఖాస్తుదారుడు ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థి ను%శీ%డి అధికారిక పత్రమును కూడా జత చేయవలయును. అనుమతుల కొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేయవలయును. మరియు సబ్ కలెక్టరు వారి కార్యాలయం వారి ప్రాంగణం నందు గల 4 పోలింగు కేంద్రములు మరమత్తులు, సుందరంగా తయారు చేయడ మైనది. రాజంపేట మండల పరిధి లో 134 వ పోలింగ్ కేంద్రం నందు 1500 కు మించి ఓటర్లు ఉన్నందున సదరు పోలింగ్ కేంద్రం నుండి చెంచు కాలనీ, అన్నమయ్య నగర్, యల్లాగడ్డ మొదలగు ప్రాంతముల వోటర్లను క్రొత్తగా 134-ఏ అనుబంధ పోలింగ్ కేంద్రం నందు చేర్చి పోలింగ్ కేంద్రం ఎం పీ యు పి ఎస్ ఉర్దూ స్కూల్ , యల్లాగడ్డ నందు ఏర్పాటు చేయడ మైనది.ఆన్ లైన్లో సువిధ యాప్ ద్వారా కానీ లేక ప్రత్యక్షంగా, ఎన్నికల రిటర్నింగ్ అధికారుల వారి కార్యాలయంలో తెలుసుకొనవచ్చును. ఆలాగే ఎన్నికల ప్రచారం, సమావేశములు లేదా ర్యాలీలు మొదలగునవి ముగిసిన తరువాత అదే రోజు సాయంత్రం లోపు మీరు ఖర్చు పెట్టిన వివరాలను రిటర్నింగ్ అధికారి, రాజంపేట వారి కార్యాలయం నందు గల వ్యయ పరిశీలన అధికారి వారికి అనెక్సర్ డి -4 నందు తప్పని సరిగా సమర్పించ వలయును. అలాగే ఎన్నికలలో పోటీ చేయబోవు అభ్యర్థులు ఎన్నికల వ్యయము కోసం తప్పనిసరిగా కొత్త ఖాతా ఓపెన్ చేయాలి. ఈ ఖాతా రాష్ట్రములో ఎక్కడైనా సరే బ్యాంకు లో గాని, కో -ఆపరేటివ్ బ్యాంకు లో గాని లేదా పోస్ట్ ఆఫీసు లో నైనా సరే ఓపెన్ చేయాలి నామినేషన్ వేయడానికి ముందుగానే ఖాతా ఓపెన్ చేసి ఖాతా నంబరు తదితర వివరాలను మరియు ఖాతా స్టేట్ మెంటు సర్టిఫైడ్ కాపీని నామినేషన్ వేసే రోజు రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి వుంటుంది. ఖాతాను అభ్యర్థి తన పేరు మీద గానీ లేదా ఎన్నికల ఏజెంటుతో కల్సి జాయింట్ అకౌంటును గానీ ఓపెన్ చేయవచ్చు.అభ్యర్థి కుటుంబ సభ్యులు కానీ మరి ఎవరైనా కానీ ఎన్నికల ఏజంటు కాకపోతే జాయింట్ అకౌంటు ఓపెన్ చేయడానికి అర్హులు కారు. అభ్యర్థి ఎన్నికల నిమిత్తం పెట్టబోయే ఖర్చును ఈ అకౌంటు నుంచే నిర్వహించుకోవాల్సి వుంటుంది. అలాగే ఈ అకౌంటు లో సొమ్మును జమ చేయాల్సి వుంటుంది. ప్రస్తుతం అభ్యర్థులకు వుండే పాత అకౌంట్ల ద్వారా ఎన్నికల ఖర్చు నిర్వహించకూడదు. మొత్తం ఎన్నికల కార్యక్రమంలో అభ్యర్థి ఏ వ్యక్తికైనా గానీ లేదా ఏ సంస్థ కైన గానీ, ఒకే దఫా, లేదా పలు దఫాలుగా చెల్లించాల్సిన ఖర్చు మొత్తం పది వేల రూపాయలు (రూ. (10000/-) మించనట్లైతే అటువంటి చిన్న చిన్న ఖర్చులను ఖాతా నుంచి నగదు రూపంలో ఉపసంహరించి చెల్లింపు చేయవచ్చు. ఖర్చు పది వేల రూపాయలు మించినట్లైతే అప్పుడు చెల్లింపు క్రాస్డ్ అకౌంట్ పెయి చెక్ ద్వారా గానీ ఆర్ టి జి ఎస్ /ఎన్ ఈ ఎఫ్ టి ద్వారా గానీ, డ్రాఫ్ట్ ద్వారా గానీ చెల్లించాల్సి ఉంటుంది. అందువల్ల అభ్యర్థులు కొత్తగా ఎన్నికల వ్యయం కోసం ఖాతా ఓపెన్ చేసేటప్పుడు సదరు ఖాతా పై చెక్ బుక్ ను తీసుకోవాలి. చెల్లింపులు, పైన తెలిపిన ఖాతా నుంచే జరగాలి. అలాగే, అభ్యర్థులు ఒక వ్యక్తి లేదా సంస్థ నుంచి ఒకే సారిగా గానీ పలు దఫాలుగా గానీ మొత్తం ఎన్నికల కార్య క్రమంలో స్వీకరించే మొత్తం పది వేల రూపాయలకు మించనట్లైతే అలాంటి డొనేషన్లు కానీ కాంట్రిబ్యూషన్ కానీ నగదు రూపంలో తీసుకొని ఖాతాలో జమ చేయాల్సి వుంటుంది. పది వేల రూపాయలు మించేటట్లైతే వారి వద్దనుంచి క్రాస్డ్ అకౌంట్ పేయి చెక్ ద్వారా లేదా డ్రాఫ్ట్ ద్వారా లేదా అకౌంట్ ట్రాన్సఫర్ ఆర్ టీ జి ఎస్/ ఎన్ ఈ ఎఫ్ టి ద్వారా ఎన్నికల కోసం కొత్తగా ఓపెన్ చేసిన అకౌంట్ నందు జమ చేయాల్సి వుంటుంది. కొత్తగా బ్యాంకు లో గానీ , పోస్ట్ ఆఫీసు లో గానీ ఖాతా ఓపెన్ చేయకుండా, కొత్త ఖాతా వివరాలను ఖాతా స్టేట్ మెంటు సర్టిఫైడ్ కాపీని రిటర్నింగ్ అధికారికి సమర్పించని అభ్యర్థులు ఎన్నికల కమీషన్ ఎన్నికల వ్యయానికి సంబంధించిన నియమాలను ఉల్లంఘించినట్లు భావించబడుతుంది.ఎన్నికల సంఘము అటువంటి వారిని అనర్హులుగా ప్రకటించవచ్చు . చివరిగా మోడల్ ప్రవర్తనా నియమావళి గురించి అన్నీ ప్రభుత్వ కార్యాలయం నందు, పబ్లిక్ పరిసరాల నందు ప్రవేటు పరిసరాలనందు ఇతర ప్రదేశములలో ఎటువంటి రాజకీయ పత్రములు, బ్యానర్ లు, రాజకీయ నాయకుల చిత్రాలు మొదలగునవి వెంటనే తొలగించాలి. మిగిలిన వివరాలకు రిటర్నింగ్ అధికారి , రాజంపేట వారి కార్యాలయము లోని ఎన్నికల వ్యయ విభాగము అధికారులను సంప్రదించవచ్చు .

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.